RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 10 పేజీలు: 04 మంగళవారం 24 జూన్ 2025

## జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు

### ముగిసిన తెలంగాణ కేబినెట్ భేటీ..



మన సాక్షి గొంతుక డెస్క్ ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియా సమావేశంలో వివరించారు. ఏపీ ప్రభుత్వం తలపెట్టిన గోదావరి– బనకచర్ల ప్రాజెక్ట్ పై చట్టపరంగా, న్యాయ పరంగా ముందుకెళ్తామని తెలిపారు. చౌటుప్పల్– సంగారెడ్డి వరకు 201 కి.మీ. మేర ఆర్‌ఆర్‌ఆర్ ఆమోదం తెలిపినట్లు వివరించారు. తెలంగాణ నీటి వాటాను రాష్ట్రానికి తీసుకురావాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో నవంబర్ 9 లోపు తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. అలాగే ఆదర్శ రైతు వ్యవస్థను పునరుద్ధరణపై చర్చించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. కొత్త మున్సిపాలిటీలుగా సంగారెడ్డి జిల్లాలోని ఇంద్రేశం, జిన్నారం కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అంతేకాక క్రీడా పాలసీని క్యాబినెట్ ఆమోదించిందన్నారు. అలాగే గోదావరి నీటి వాటాలో ఒక్క చుక్కను కూడా రాష్ట్ర ప్రభుత్వం వదులుకోదని ఈ విషయంలో కృతనిశ్చయంతో క్యాబినెట్ పని చేస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు.

## క్రెడిట్ కార్డ్ కొత్త రూల్స్




మన సాక్షి గొంతుక డెస్క్ జూలై 1, 2025 నుంచి ఛార్జీలు మారబోతున్నాయి. ఆన్‌లైన్ గేమింగ్, వాలెట్ లోడింగ్, యుటిలిటీ బిల్లులు, అద్దె, ఫ్యూయెల్, ఎడ్యుకేషన్ లాంటి ట్రాన్సాక్షన్లపై కొత్త ఛార్జీలు ఉంటాయి.రివార్డ్ పాయింట్ల విధానం కూడా మారుతుంది. ఈ మార్పులు మీ ఖర్చులపై ఎలా ప్రభావం చూపుతాయో తెలుసుకోవడం ముఖ్యం. దీని వల్ల ఎక్కువ డబ్బు ఖర్చు చేసే వారిపై ఎక్కువ ప్రభావం ఉంటుంది. ఆన్‌లైన్ గేమింగ్ ఆడేవారికి ఒక హెచ్చరిక. డ్రీమ్11, రమ్మీ కల్చర్, జంగ్లీ గేమ్స్, ఎంపీఎల్ వంటి వాటిలో నెలకు రూ. 10,000 కంటే ఎక్కువ ఖర్చు చేస్తే, 1 శాతం ఫీజు ఉంటుంది

## గబ్బర్ సింగ్ ఇప్పుడు రబ్బర్ సింగ్



మన సాక్షి గొంతుక డెస్క్ ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ గబ్బర్ సింగ్‌లా డైలాగులు చెప్పాడని, ఇప్పుడు మాత్రం రబ్బర్ లా మెలికలు తిరుగుతున్నాడంటూ ఘాటైన విమర్శలు చేసారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ మంత్రి ఆర్కే రోజా.తాజాగా విడుదల చేసిన వీడియోలో కూటమి సర్కార్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి ఎక్కడకు వెళ్లినా ప్రజలు సముద్రంలా తరలివస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇది చూసే ధైర్యం కూటమికి లేదని, అందుకే కుట్రలకు దిగుతున్నారని ఆరోపించారు. ఈవీఎంలతో సంబంధం ఉన్న విమర్శలు ప్రజల్లో ఇప్పటికే చర్చనీయాంశమైపోయాయని రోజా తెలిపారు.




## తొక్కిపట్టి నార తీస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ మేం చట్టబద్ధంగా వ్యవహరించాలి కాబట్టి పద్ధతిగా ఉంటున్నాం. ఎన్నో దెబ్బలు తిని, ఇక్కడి వరకు వచ్చాం. పిచ్చివేషాలు వేస్తే తొక్కి నారతీస్తాం. ప్రజల్లో భయాందోళన కలిగించాలని చూస్తే సహించం" అని పవన్ హెచ్చరించారు.అంతేకాదు.. వైసీపీకి ప్రతిపక్షానికి కావాల్సిన సంఖ్య కూడా లేదు.. కానీ ప్రతిపక్ష హోదా కావాలని గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదనే రోజురోజుకూ దిగజారి వ్యవహరిస్తున్నారని సీరియస్ అయ్యారు. ప్రజలకు సుపరిపాలన అందించాలనే లక్ష్యంతోనే తాము సైలెంట్ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు పోతున్నాం. మా మౌనాన్ని చేతగాని తనంగా చూడొద్దు. మరోసారి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేస్తే చట్టపరంగా కఠిన శిక్షలు తీసుకుంటామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

## రైతు భరోసా సంబరాలు చేపట్టాలి..

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు



మన సాక్షి గొంతుక డెస్క్ రైతు భరోసా నిధుల విడుదల నేపథ్యంలో.. మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలను పెద్ద ఎత్తున చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు.గాంధీభవన్‌లో సోమవారం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్యక్షతన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేశామని తెలిపారు. ఇప్పటివరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ఎకరాకు రూ.12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించామన్నారు.రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24 తో పూర్తవుతుందన్నారు. ఈ సందర్భంగా రేపు 4 గంటలకు అన్ని మండల కేంద్రాలలో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని కాంగ్రెస్ నేతలకు సూచనలు ఇచ్చారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలపై తీర్పు రిజర్వ్




మన సాక్షి గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణహైకోర్టుసోమవారం విచారణ జరిపింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది.ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలనే నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటీషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన విషయం తెలిసిందే.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# మత్తు పదార్థాలు అమ్మరాదు సేవించరాదు

మన సాక్షి గొంతుక ప్రతినిధి రామకృష్ణాపూర్, జూన్ 23. రామకృష్ణాపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్సై జి. రాజశేఖర్ మత్తు పదార్థాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గంజాయి సేవించడం విక్రయించడం చేయరాదన్నారు.మత్తుపదార్థాల నియంత్రణ కోసం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా యువతను చైతన్యవ%శీ%తులను చేస్తూ వారిని గంజాయి ఇతర మత్తుపదార్థాలకు అలవాటుపడకుండా చేస్తున్నామనీ, గంజాయి సేవించేవారు లేదా అమ్మే వ్యక్తుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోని వారి పై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నామని హెచ్చరించారు.పట్టణప్రజలు, యువత ఎట్టిపరిస్థితుల్లోను డ్రగ్స్,ఇతర మత్తుపదార్థాలకు బానిసలు కాకూడదనీ, తల్లితండ్రులు ప్రతిక్షణం తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని, వారికి మంచి-చేడుల కోసం వివరించి, సమాజ%శీ% గర్వించదగ్గ వ్యక్తులుగా తీర్చిదిద్దాలనీ విజ్ఞప్తి చేసారు.అలాగే ప్రతిమనిషికి ఎన్నో రకాల బాధ్యతలు, హక్కులు ఉన్నాయని వాటిని అనుసరించి ప్రతిఒక్కరు జీవితంలో గొప్పగా స్థిరపడి, తమ మీద ఆధారపడిన కుటుంబానికి అండగా నిలబడాలని, గంజాయి మత్తుపదార్థాలైన మహమ్మారికి దూరంగా ఉండాలని, పట్టణంలో గంజాయి, డ్రగ్ ఇతర మత్తుపదార్థాల కోసం సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ రాజు,ఏఎస్ఐ రజిత, హెడ్ కానిస్టేబుల్ సంఘసత్తయ్య, జంగు,పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకోవాలి...

ఎమ్మెల్యేను కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నాయకులు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర రెడ్డి ని శస్త్ర చికిత్స అనంతరం వారి యొక్క యోగక్షేమాలు, బాగోగులు కనుక్కొని త్వరగా కోలుకోని మన మండల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని ఎమ్మెల్యే పల్లాను ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఈదూలకంటి ప్రతాప్ రెడ్డి, గంగం సతీష్ రెడ్డి,కొప్పరపు శ్రీనివాస్ రెడ్డి, నాగిల్లా తిరుమల రెడ్డి లు పాల్గొన్నారు.

# అక్రమ ఇంటి నిర్మాణాన్ని తొలగించాలి

కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదు చేసిన పాత హరిజన కాలనీ వాసులు.....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట గ్రామానికి చెందిన గందమల్ల వారి అందరికి సంబంధించిన ఖాళీ స్థలాన్ని ఓ వ్యక్తి ఒక్కరే గ్రామపంచాయతీలో పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇల్లు కట్టుకోవడం జరిగిందని అతనిపై చర్యలు తీసుకొని వెంటనే కట్టిన ఇల్లును తొలగించగలరని కలెక్టర్ ఆఫీస్ లో ప్రజావాణి సందర్భంగా డిపిఓ కి లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గందమల్ల కుటుంబ సభ్యులు మల్లేశం, పూర్ణచందర్, భాస్కర్, కిష్టయ్య, నరేందర్, మహేష్ , రాజు, కిష్టయ్య, అండాలు, ఎల్లమ్మ, కనుకమ్మ, ఎల్లమ్మ, జగదాంబ, కమలమ్మ, బాలమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది...

# టీడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్షుడిగా జంగిలి సాయిబాబా ఎన్నిక



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అడహక్ కమిటీ అధ్యక్షులుగా జంగిలి సాయిబాబాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీ నిధి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లాల జగన్, జిల్లా అధ్యక్షులు నీల నరేష్ బాబు,జిల్లా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, జిల్లా కోశాధికారి కూచన సుప్రీం, జిల్లా ఉపాధ్యక్షులు చింతల మధు కృష్ణ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.అనంతరం జగన్ మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలపై నిరంతరం పోట్లాడే సంగం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు.అదేవిధంగా నరేష్ బాబు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు అందరూ ఐక్యంగా ఉండాలని,సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పనిచేయాలని అన్నారు.ఈ అడహక్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా చింతల రాజిరెడ్డి, గౌరవాధ్యక్షులుగా వనమైన వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కోడూరి కార్తీక్ ,పులి రాజు, కోశాధికారిగా మినుకూరి లక్ష్మణ్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా నీల పవన్, అల్వాల రాజు, కార్యవర్గ సభ్యులుగా వెంకన్న, ఇజ్జగిరి కరుణాకర్, కర్రె సంపత్, సిరిపాటిఅరుణ్ కుమార్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగ శంకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి జీవితం అంకితం చేసిన మహనీయుడు డా "శ్యామా ప్రసాద్ ముఖర్జీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం డా "శ్యామా ప్రసాద్ ముఖర్జీవర్ధంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రం లో బీజేపీ మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆద్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ నిజమైన దేశభక్తుడు ,తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన దార్శనిక నాయకుడు,ఈ గంభీరమైన రోజున, మేము వారికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నాము.డాక్టర్ శ్యామా ప్రసాద్ మూఖర్జీ,ఆయన త్యాగాలు మరియు ఆదర్శాలు మనకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి."ఒకే దేశం - ఒకే రాజ్యాంగం" అనే ఆయన దార్శనికత భారతదేశ ఐక్యత మరియు సమగ్రతకు పునాది వేసిందిబిజెపి కుటుంబం తరపున వారి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి. మండల సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి. ప్రధాన కార్యదర్శి గద్దరాజు. ఉపాధ్యక్షులు రాపల్లి చక్రపాణి. బీజేవైఎం ఉపాధ్యక్షుడు కక్కెళ్ళ గణేష్.సాయి భూత అధ్యక్షులు పురాణ రాంబాబు.కక్కెళ్ళ చంద్రం. భాస్కర్.కర్ణాకర్. తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అవి పేరుకు మాత్రమే



ముస్తాబాద్ మన సాక్షి గొంతుకప్రతినిధిముస్తాబాద్ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టకంగా తీసుకున్న నిర్ణయం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అవి పేరుకు మాత్రమే కనబడుతుంది కానీ వారికి భూమి పూజ చేసినప్పటి నుండి వారికి కావాల్సిన మెటీరియల్ సబ్సిడీ మీద ఇస్తానని చెప్పడం జరిగినది కానీ పేద ప్రజలకు 3,500 కు ఒక ట్రిప్పు ఇవ్వడం జరుగుతున్నది ఇది పేద ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాల ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు అధికారులు పేద ప్రజలకు ఉచితంగా ఉషికే సరఫరా చేయాలని బిజెపి తరఫున డిమాండ్ చేస్తున్నాం




# మంత్రి కార్యాలయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ,



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 23 (మన సాక్షి గొంతుక)మంత్రి పదవీ స్వీకరణ అనంతరం తొలిసారిగా బాగ్లింగంపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాలేజ్ కి విచ్చేశారు. ఈ సందర్భంగా కాలేజ్ యాజమాన్యం మంత్రి గారికి ఉత్సాహభరితంగా, ఘన స్వాగతం పలికింది.డా. వివేక్ వెంకటస్వామి గారు తన తండ్రి, కేంద్ర మాజీ మంత్రి, దళిత ఉద్యమ ప్రస్థానంలో కీలక పాత్ర పోషించిన స్వర్గీయ (కాక) వెంకటస్వామి స్థాపించిన ఈ విద్యాసంస్థను సందర్శించడం గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా కాక వెంకటస్వామి గారి విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు. మంత్రి గారితో పాటు కాలేజ్ కరస్పాండెంట్ సరోజ వివేకానంద్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,విద్య ద్వారా దళిత, వెనుకబడిన వర్గాల అభ్యున్నతిని కల్పించాలని నా తండ్రి కలలు కన్నారు. ఆయన ఆదర్శాలను కొనసాగిస్తూ, ఈ కళాశాలను మరింత ఉన్నతికి తీసుకెళ్లడం నా బాధ్యత అని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు, మాదిగ సంఘాల నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.మంత్రి కార్యాలయం

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి జనగామ జిల్లా జనగామ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున స్థానిక బతుకమ్మ కుంటలో జనగామ జిల్లా అధ్యక్షుడు భూసా రమేష్ అధ్యక్షతన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సన్నాక సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఆదేశాల మేరకు జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంచు కట్ల రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ ఉపాధ్యక్షులు దిగోజు సాంబయ్య ప్రచార కార్యదర్శిగా చిలువేరు మహేందర్ సహాయ కార్యదర్శులుగా సాతెలి రాజు ఎండి అప్రోచ్ కోశాధికారిగా చెల్లోజు నవీన్ చారి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమం హనుమంతరం జనగామ జిల్లా అధ్యక్షుడు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ గారిని కలిసి జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని స్థలాలు కలిగి ఉన్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లను మొదటి ప్రాధాన్యతగా తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనిని సానుకూలంగా స్పందించిన జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా షేక్ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలు పరిష్కరించే దిశగా మేము కృషి చేస్తున్నామని వర్కింగ్ జర్నలిస్టులందరికీ సంస్థ న్యాయం కల్పిస్తూ త్వరలోనే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జర్నలిస్టులు పాల్గొనడం జరిగింది.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు



మన సాక్షి గొంతుక/మల్యాల డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బలిదాన దివస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు కార్యక్రమంలో మాట్లాడుతూ 370 ఆర్టికల్ దేశ అభివృద్ధికి ఆటంకం అని దాని రద్దు కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 24 జూన్ 2025

# వికలాంగుల హక్కులకు యు డి ఐ డి కార్డ్ డిజిటల్ గేట్‌వే



ఒక సమాజం అభివృద్ధి చెందాలంటే అందరికీ సమానావకాశాలు ఉండాలి. వికలాంగుల హక్కులను, అవసరాలను గుర్తించి ప్రభుత్వం తీసుకొచ్చిన యు డి ఐ డి కార్డ్, దేశంలో డిజిటల్ సామాజిక న్యాయానికి దారితీసే వినూత్న పథకంగా నిలుస్తోందని చెప్పడంలో ఏలాంటి ఆతిశోయక్తిలేదు.భారత ప్రభుత్వ సామాజిక న్యాయ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన యు డి ఐ డి (యూనిక్ డిసెబిలిటీ ఐ డి) కార్యక్రమం దేశవ్యాప్తంగా వికలాంగులకు ప్రత్యేక గుర్తింపు మరియు కేంద్రీకృత డేటాబేస్ కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. ఇది కేవలం కార్డ్ కాదు. ఇది వికలాంగుల హక్కుల గుర్తింపుకి, పథకాల యాక్సెస్‌కి డిజిటల్ టెక్నాలజీ జోడించిన సాధనం.యు డి ఐ డి కార్డ్ అంటే ఏమిటి?యు డి ఐ డి కార్డ్ అనేది వికలాంగులకు వారి వైకల్యం ఆధారంగా ఇవ్వబడే ఒక యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ కార్డ్. దీని ద్వారా వారు అనేక ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందగలుగుతారు. ఈ కార్డ్‌తో సంబంధిత సమాచారం కేంద్ర సర్వర్‌లో భద్రపరచబడుతుంది. దీంతో దేశంలోని ఏ ప్రాంతం నుండైనా వికలాంగులు తమ ప్రయోజనాలు ఉపయోగించుకోవచ్చు.యు డి ఐ డి – ముఖ్యమైన ప్రయోజనాలుదేశవ్యాప్తంగా చెల్లుబాటు అయ్యే గుర్తింపు యు డి ఐ డి కార్డుకు ఉంది. ఒక వికలాంగ వ్యక్తికి ఇచ్చే యూనిక్ ఐ డి నెంబర్ దేశమంతా చెల్లుబాటు అవుతుంది. ఇకపై ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క గుర్తింపు కార్డులు అవసరం లేదు. యు డి ఐ డి కార్డుతో పథకాల లబ్ధి పొందడం మరింత సులభంగా ఉంటాయి. యు డి ఐ డి కార్డ్‌తో అనుసంధానం చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిని నేరుగా పొందవచ్చు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, స్వయం ఉపాధి పథకాలు , ఉపకరణాల పంపిణీ వంటి పథకాలు రైలు, బస్సు ప్రయాణ సౌకర్యాలతో పాటు స్కాలర్షిప్ తదితర అన్ని సౌకర్యాలు పొందవచ్చు. ఏ పథకాలు అందుబాటులో ఉన్నాయి? అనే వివరాలను వెబ్‌పోర్టల్‌లో పొందుపర్చుతారు. ఇది వికలాంగుల జీవితాల్లో డిజిటల్ ఆధారిత స్వావలంబనను కల్పిస్తోంది.వికలాంగుల హక్కుల రక్షణలో తెలంగాణ ప్రభుత్వం సైతం కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. వికలాంగుల సంక్షేమం పట్ల నిబద్ధత చూపిస్తూ, ఇటీవల సదరం సర్టిఫికేట్లను రద్దు చేసి, వాటి స్థానంలో యు డి ఐ డి (యూనిక్ డిసెబిలిటీ ఐ డి ) కార్డులను తప్పనిసరి చేసినది. ఇది రాష్ట్రంలో డిజిటల్ సామాజిక న్యాయం అమలుకు ఒక ముందడుగుగా చెప్పుకోవచ్చు. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వికలాంగుల హక్కుల (ఆర్ పి డబ్ల్యూ డి) చట్టం (2016) యొక్క లక్ష్యాలను ప్రతిబింబిచేలా ఉన్నాయి. ఇటీవల సెర్ప్ సిఇవో శ్రీమతి దివ్య దేవరాజన్ ఐ ఎ ఎస్ వికలాంగుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం నుంచి స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. “ప్రతి వికలాంగునికి యు డి ఐ డి కార్డు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియ వేగంగా పూర్తవాలి” ఈ నిర్ణయంలో స్థానిక సంస్థలు, వైద్య అధికారులు, రాష్ట్ర, జిల్లాస్థాయి సంక్షేమ విభాగాలు యు డి ఐ డి ప్రాజెక్టును మరింత ఉత్సాహంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్షల సంఖ్యలో వికలాంగులు ఇప్పటికీ సదరం సర్టిఫికేట్ ఆధారంగా ప్రభుత్వ పథకాలు పొందుతున్నారు. యు డి ఐ డి లోకి మారడం వల్ల డేటా స్టాండర్డైజేషన్ తో పాటు డూప్లికేషన్ నివారణ

జరుగుతుంది. ప్రతిసారీ సర్టిఫికేట్ తీసుకోవాల్సిన అవసరం ఉండదు. పథకాల అమలులో పారదర్శకత లభిస్తుంది. ఇప్పటికే సదరం సర్టిపికెట్ కల్గిఉండి యు డి ఐ డి కార్డురాని వికలాంగులు లేదా యు డి ఐ డి కార్డు పోయిన %ఃఃఃఃఃఏ.ంఖుఃజశ్రీఃఖఏఃమిఃఅఃమిఃతీఃఏ.స్రశీఃజ.ఃఅఅ% వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తుకు అవకాశం కల్పించారు. కార్డ్‌ను ట్రాక్ చేసుకుని కార్డును డౌన్‌లోడ్ కూడా చేసుకోవచ్చు. అంతేకాకుండా కొత్తగా సర్టిపికెట్ అవసరమైనవారు మీసేవా కేంద్రల్లో ధరఖాస్తు చేసుకోవాలి. సెర్ప్ సిబ్బంది వరుసక్రమంలో వైకల్య నిర్ధారణ పరిక్షల కోసం హాస్పటల్ పేరు, తేది సమయం ఫోన్ ద్వారా తెలియచేస్తారు. మెడికల్ బోర్డ్ ద్వారా వైద్య పరీక్షల అనంతరం వైకల్యం శాతం ఆధారంగా సదరం సర్టిపికెట్‌కు బదులుగా యు డి ఐ డి కార్డు జారీ అవుతుంది.ముగింపు యు డి ఐ డి కార్డ్ ద్వారా వైకల్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కునే వికలాంగులు తమ హక్కులను డిజిటల్‌గా వినియోగించుకునే దిశగా ఒక పెద్ద అడుగు అవుతుంది. ఇది కేవలం ప్రభుత్వ పథకాలకు అర్హత కాదు ం ఇది వికలాంగుల హక్కులకు గుర్తింపు. ఇప్పుడు బాధ్యతతో ఈ అవగాహనను మరింతగా విస్తరించాలి. తెలంగాణ రాష్ట్రం యు డి ఐ డి అమలులో దేశంలో ముందువరుసలో నిలవాలంటే, ప్రభుత్వ యంత్రాంగంతో పాటు వికలాంగుల సంఘాలు, మీడియా అన్నీ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.ప్రతి వికలాంగుడికి ఒకే డిజిటల్ గుర్తింపు – సమాన గౌరవం ం అదే అసలైన సమాజ న్యాయంగా నిలుస్తుంది. వ్యాసకర్త దైనంపల్లి మల్లికార్జున్ రాష్ట్ర అధ్యక్షులు, ఎన్ పి ఆర్ డి ఇండియా వికలాంగుల హక్కుల జాతీయవేదిక94903 00985



## మధ్య దళారుల దోపిడీని అరికట్టాలి

### రాబోయే కొత్త విత్తన చట్టంలో రైతుకు భద్రత కల్పించాలి

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 23 (మన సాక్షి గొంతుక)తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులను కలిసిన. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ జోగులాంబ గద్వాల జిల్లాలో అత్యధికంగా విత్తనపత్తిని సాగు చేస్తున్న రైతులను అనేక రకాలుగా మోసానికి గురిచేస్తున్న మధ్య దళారుల దోపిడిని అరికట్టి రైతుకు న్యాయం చేయాలని ఈరోజు హైదరాబాదులోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమీషన్ చైర్మన్ కోదండ రెడ్డి మరియు సభ్యులు కెవి. నరసింహారెడ్డి, భవాని రెడ్డి, రాంరెడ్డి గోపాల్ రెడ్డి మరియు వీరితో పాటు ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గార్లను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.విత్తన పత్తిని సాగుచేస్తున్న రైతులను కంపెనీలు మరియు ఆర్గనైజర్లు అనేకరకాలుగా మోసానికి గురిచేసి రైతులను నిండా ముంచుతున్నారని, దీంతోపాటు రైతులు భూములను కోల్పోయారని,రైతులకు న్యాయం జరగడం కోసం రాబోయే కొత్త విత్తనచట్టంలో రైతుకు భద్రత కల్పించాలని కోరారు.రైతులు పండించిన పంటను జీఓటీ ఫలితాలతో సంబంధం లేకుండా, పాస్ మరియు ఫెయిల్ తో సంబంధం లేకుండా, ఫెయిల్ అయిన రైతులకు కూడా పరిహారం ఇవ్వాలని, అలాగే మూడు నెలలలోపే పేమెంట్ పూర్తి చేయాలని, మధ్యవర్తులతో ఎలాంటి సంబంధం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. మధ్య దళారుల దోపిడీ లేకుండా రైతుకు న్యాయం జరిగే విధంగా పారదర్శకత ఉండేటట్లు రాబోయే కొత్త విత్తన చట్టంలో రైతుకు భరోసా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న నాయకులు చిన్న రాముడు, భూపతి నాయుడు నేతన్న,తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ మార్గదర్శకుడిగా నర్రగిరి



షాద్‌నగర్ డివిజన్ ప్రతినిధి, శంషాబాద్, జూన్ 23 (మన సాక్షి గొంతుక:(రాజమోని.రవీందర్ గౌడ్)కార్మిక, కర్షక సమస్యలపై నిరంతరంగా పోరాటాలు చేసి విశ్వాసాన్ని గెలుచుకున్న నర్రగిరి మరోసారి కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) శంషాబాద్ మండల కార్యదర్శిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇది శంషాబాద్‌లో ఆదర్శ నాయకత్వానికి మళ్ళీ గుర్తింపు లభించిన సందర్భంగా పేర్కొంటున్నారు విశ్లేషకులు.మండల స్థాయి సిపిఐ మహాసభల సందర్భంగా నిర్వహించిన ఈ ఎన్నికలలో పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా నర్రగికి పట్టం కట్టారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నర్రగిరి మాట్లాడుతూ..ఇది నాకు మాత్రమే కాదు... నన్ను నమ్మిన కార్యకర్తలకూ గౌరవం. ప్రజల, కార్మికుల, గిరిజనుల, రైతుల కోసం గతంలో నేను చేసిన పోరాటాలన్నీ గుర్తించిన పార్టీ... ఇప్పుడు మరింత బాధ్యతాయుతంగా పని చేయాల్సిన సమయం వచ్చింది,” అని చెప్పారు.అతను స్పష్టంగా పేర్కొన్నది.కార్మిక చట్టాల అమలుపై కఠినంగా సమీక్ష చేస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక కార్యాచరణ ఉంటుంది. ప్రతి కార్మికుడి చెంతకు చేరే నాయకత్వం ఉండాలి. ఉద్యమం ఓ కార్యాచరణ కావాలి. ప్రజల శ్రేయస్సే మా గమ్యం” అని నర్రగిరి తేల్చిచెప్పారు.అలాగే, ఈ సందర్భంగాసిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య,రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ మహాసభలో ప్రముఖ సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నర్రగిరికి అభినందనలు తెలియజేశారు.

## మహిళలకు ఒకే గొడుగు క్రింద వైద్య, న్యాయ, కౌన్సిలింగ్,



గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 23 (మన సాక్షి గొంతుక)సైకలాజికల్ సపోర్ట్ అందిస్తూ బరోసా కేంద్రం అండగా నిలవడం అభినందనీయం అని జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ గారు అన్నారు.భరోసా కేంద్రం యొక్క 3 వ వార్షికోత్సవంను జిల్లా ఎస్పీ గారి ఆధ్వర్యంలో బరోసా సిబ్బంది బాధిత మహిళతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. అందులో భాగంగా భరోసా %ఔూ×% స్వాతి భరోసా కేంద్రం లో ఇప్పటి వరకు నమోదైన కేసుల వివరాలు, బాధితులకు అందిస్తున్న కౌన్సెలింగ్, వైద్య, విద్య, న్యాయ సహాయాల తో పాటు కొంత మంది బాధితులకు అందిస్తున్న తక్షణ ఆర్థిక సహాయం వివరాలు జిల్లా ఎస్పీ కి వివరించారు.భరోసా కేంద్రానికి వచ్చిన బాధితుల్లో కొంతమంది పదవ తరగతి విద్యార్థులను ప్రశంసిస్తూ బహుమతులను ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ లైంగిక వేధింపులకు గురైన బాధితులకు స్టేట్మెంట్ రికార్డు పకడ్బందీగా నిర్వహించడం తో పాటు మెరుగైన వైద్య, న్యాయ, కౌన్సిలింగ్ సేవలు అందించాలని అన్నారు . అలాగే బాధిత మహిళలు ఎలాంటి చులకన బావానికి గురికాకుండా కౌన్సిలింగ్ ఇవ్వడం తో పాటు భవిష్యత్ లో వారి కళ్ళ మీద వారు ఆర్థికంగా నిలబడేలా బరోసా కల్పించాలని బరోసా సిబ్బంది కి సూచనలు, సలహాలు ఇవ్వాలనీ ,భరోసా కేంద్రానికి వచ్చిన బాధితులకు ఎల్లవేళల అండగా నిలబడుతూ, 24 గంటలు భరోసా అందుబాటులో ఉంటూ, నిబద్ధతతో సేవలు అందించాలని అన్నారు. ఇప్పటి వరకు బరోసా సిబ్బంది అందిస్తున్న సేవల తీరుని ప్రశంసిస్తూ భరోసా సిబ్బందిని ఎస్పీ గారు అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గద్వాల డీఎస్పీ మొగిలయ్య, భరోసా కోఆర్డినేటర్ శివాని, స్రవంతి, శ్వేత, శిరీష,కవిత, కీర్తి పాల్గొనడం జరిగింది.జిల్లా పోలీస్ కార్యాలయం జోగుళాంబ గద్వాల్ జిల్లా

## దివ్యంగుల కు రిజర్వేషన్ కల్పించాలి

### డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు

ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 23(మనసాక్షి గొంతుక): తెలంగాణ రాష్టం. లో త్వరలో జరగ బోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పించి నట్లయితేమన రాష్టం నుండి కూడ చాలా మంది వికలాంగులు ప్రజాప్రతినిధులు గా ఎన్నికై ప్రజా సేవ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారు. వైకాల్యం అనే ది శరీరాలకే కానీ ప్రజా సేవకు కాదు అని నిరూపించగలరు మన రాష్టం లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడం కోసం కృషి చెయ్యాలని ఆయన అన్నారు.



## గద్వాల్ ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జరిగిన మొదటి నెలసరి సేవకుల సదస్సును



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 23 (మన సాక్షి గొంతుక) దేవుడు మహిమ కరంగా జరిగించాడు ఈ సదస్సులో అధిక సంఖ్యలో సభ్యులందరు పాల్గొని దైవ సేవకులు అందించిన వాక్య సందేశము ద్వారా మంచి తృప్తి చెందారు అందుకుగాను దైవ సందేశం నందించిన రెవరెండ్ పి రవి కుమార్ కి అలాగే ప్రెసిడెంటకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం కమిటీ సభ్యులు చైర్మన్ పి రవికుమార్ వైస్ ప్రెసిడెంట్ బాలస్వామి ట్రెజరర్ బిఎల్ డానియల్ జనరల్ సెక్రెటరీ కే అభిషేలంఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బి అరుణ్ ఓబద్య ఏ విజయ్ తదితరులు పాల్గొన్నారు

## పసుపులేటి పవన్ పేరిట అర్చన సేవలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 23 శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో మాజీ మంత్రి వర్యులు కిర్తి శేషులు పసుపులేటి బ్రహ్మయ్య తనయుడు పసుపులేటి పవన్ కుమార్ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని అభిమానులు అర్చన సేవలు వేద పండితుల మధ్య వేద మంత్రోచ్చారణలతో నిర్వహించారు.రాజంపేట భువనగిరిపల్లె లో కోలువైనా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో సోమవారం నాడు పార్టీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు అర్చన సేవలో భారీ ఎత్తున పాల్గొన్నారు. పవన్ కుమార్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలకు మునుముందు మంచి సేవ చేయాలని లక్ష్మీనరసింహస్వామి వెన్ను దన్నుగా ఉండి పవన్ కుమార్ ఆయువు ఆరోగ్యాలు సుబిక్షంగా ఊడాలని దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా పవన్ కుమార్ కి అండగా ఉండాలని స్వామి వారికీ అంగరంగ వైభవంగా పూల దండాలు వేసి అర్చన సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ యువసేన నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తులు చేపట్టండి..

### ప్రజావాణిలో ముత్యంపేట యువకుడు వినతి పత్రం



మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన పొనగంటి గౌతమ్ రాజు అనే యువకుడు ప్రజావాణిలో ముత్యంపేట– కొండగట్టు వెళ్లే దారి గుంతల మాయమై రోడ్ ప్రమాదకరంగా మారడం వలన ప్రజలు, వాహనదారులు, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని . ముఖ్యంగా వరద కాలువ దగ్గర బిడ్జ్ పై గుంతలు పడి ప్రమాదలకు గురైన సందర్భాలు చాలా ఉన్నాయి.కావున ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. దయచేసి ఇట్టి సమస్యను పరిశీలించి మరమ్మత్తులకు చర్యలు తీసుకోని దారిన వెళ్లే ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపాడు



## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం:

### బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుదాం అని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్ అన్నారు. సోమవారం శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ పిలుపు మేరకు జిల్లాలో లక్ష మొక్కలు నాటడమే లక్ష్యంగా తీసుకున్న ఈ కార్యక్రమానికి ప్రతి బూతు 100 మొక్కలు నాటాల్సిందిగా పార్టీ పిలువు ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని గమనించి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాములు గౌడ్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి, చేవెళ్ల మండలాల పరిధిలోని ఎల్వెర్తి, కొత్తపల్లి, తంగడపల్లి, మడికట్టు, కౌకుంట్ల, అంతారం, హుస్సేన్ పూర్, అంతప్పగూడ, సంకేపల్లి గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం రాములు గౌడ్ మాట్లాడుతూ స్వచ్ఛ మైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షులు మున్నూరు శ్రీకాంత్, చందిప్ప శ్రీనివాస్, కరుణాకర్ గౌడ్, నవీన్, చంద్రమౌళి, వెంకటేష్, మనీష్, రాజు, శ్రీనివాస్, ప్రశాంత్, శివకుమార్, నరేందర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మాధవరెడ్డి, రుషికేష్ గౌడ్, శివకుమార్, సుభాన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాక్ వెల్ ఇంటర్నేషనల్ పాఠశాల ఆధ్వర్యంలో రైతులకు వరి విత్తనాల పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని గోపులారం గ్రామంలో క్షేత్రస్థాయిలో రైతులకు మద్దతుగా సేవా కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గండిపేట్‌కు చెందిన రాక్ వెల్ ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలో వర్షాకాలం వరి సాగు కోసం అవసరమైన నాణ్యమైన వరి విత్తనాలను







రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై ఈ సహాయాన్ని హర్షపూర్వకంగా స్వీకరించారు. రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో విద్యార్థుల్లో సహానుభూతి, సామాజిక బాధ్యత పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పొడవు శ్రీనివాస్ తెలిపారు. ఈవిధంగా విద్యార్థులకు రైతుల కష్టాలు, పండించే ప్రక్రియపై అవగాహన కలిగితే భవిష్యత్తులో వారు వ్యవసాయం పట్ల గౌరవం కలిగి ఉంటారు అని ఆయన అన్నారు. రాక్ వెల్ పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, "రైతు దేశానికి వెన్నుముక, రైతులు పండించకపోతే ఆహారం ఉండదు. కేవలం విత్తనాలే కాదు, భవిష్యత్తులో మరిన్ని విధాలుగా మద్దతుగా ఉండేందుకు మేము సిద్ధంగా ఉన్నాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సమాజపట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం కలిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ తేజ, అనిల్ కుమార్, వినాయక్, గ్రామ పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులెవ్వరూ ఈ సేవా కార్యక్రమాన్ని మరువలేరని, ఇలాంటి ఉదార చర్యలు మరెన్నో జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి పాండురంగారెడ్డి

### జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పటి పాండు రంగారెడ్డి

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) ఎఐసిసి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గంలో అడుగులు ముందుకు వేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీసీసీ అధ్యక్ష పదవి మినహాయించి మిగిలిన కమిటీలన్ని దాదాపుగా రద్దు అయ్యాయి. పార్టీ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లి.. పార్టీని మరింత బలోపేతం చేయాలన్న పిసిసి ఆదేశం మేరకు, పార్టీ సంస్థాగత ఎన్నికల పరివేక్షకుల సూచనలతో మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కె.ఎల్.అర్ సమన్వయంతో నియోజకవర్గంలో కమిటీల ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధం అవుతోంది. అందులో బాగంగా నేడు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, పార్టీ కంస్టర్ కన్వీనర్ కంబాల పల్లి మదన్ పాల్ రెడ్డి,కోఆర్డినేటర్ యుగంధర్ గౌడ్, సభ్యులు బండ వేణుగోపాల్, యాదయ్య ముదిరాజ్,జాపాల బలరామ్,శ్రీనివాస్ కురుమ,జ్ఞానేశ్వర్ చారీ, ఏకుల మహేందర్ తదితరులు మహేశ్వరం మండలంలోని పోరండ్ల,కోళ్ళపడుకల్, లిల్లిపూర్,గట్టుపల్లి,పడుమటి తండ గ్రామలలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి గ్రామాలలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై స్థానిక ప్రజలకు వున్న అవగాహనను స్థానిక కాంగ్రెస్ నాయకులతో అడిగి తెలుసుకున్నారు.

## స్వార్థంకోసం పార్టీ మార్పు..

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి మహేశ్వరం గడ్డపై. పేదింటివాడి కళ నిజం కావాలని ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి ఇల్లు నిర్మించాలని ఒక దృడ సంకల్పంతో ముందుకెళ్లడం జరుగుతుంది అలాగే దేశంలోనే ఎక్కడలేని విధంగా ప్రభుత్వం రేషన్ షాపులలో పేదలకు సన్న బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుంది మరియు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ని సరఫరా చేయడం జరుగుతుంది ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్సులో ఫ్రీగా ప్రయాణం చేసే అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ కల్పించింది ఇన్ని మంచి పథకాలు చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలో నుండి రాఘవేందర్ రెడ్డి ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి ఆధ్వర్యంలో.. తన అనుచరులతో టిఆర్ఎస్ కండువా కప్పుకోవడం సిగ్గుచేటు అంటూ ఘాటుగా విమర్శలు చేశారు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరడం పై మహిళా అధ్యక్షురాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అనేది ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉంటుంది కానీ ఇక్కడ అక్రమాలకు దౌర్జన్యాలకు ఎటువంటి స్థానం ఉండదని తెలుసుకున్న మర్యాద రాఘవేందర్ రెడ్డి ఎక్కడైతే కేరాఫ్ అడ్రస్ గా.. అక్రమాలకు అడ్డగా.. చెప్పుకుంటారో.. ఆ పార్టీలోకి వెళ్లడం సిగ్గుచేటు అని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలకు ఉన్న నమ్మకాన్ని తప్పు దోహా పట్టించడం కోసమే.. ఈ యొక్క ప్రయత్నాలు చేసినట్లుగా.. తెలియజేస్తూ తగిన బుద్ధి ప్రజలే చెప్తారని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలియజేశారు






## టి. మురళీధర్ గౌడ్‌కు బీఆర్ఎస్ నేత మందడి సరోజ్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

భూత్పూర్, జూన్ 23 (ప్రజా గొంతుక):భూత్పూర్ మున్సిపాలిటీ సీనియర్ నాయకులు టి. మురళీధర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని, బీఆర్ఎస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి ఆప్యాయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సరోజ్ రెడ్డి మాట్లాడుతూ,టి. మురళీధర్ గౌడ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలు అపూర్వం. ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా మరెన్నో సంవత్సరాలు జీవించాలన్నదే మా ఆకాంక్ష" అని అన్నారు. మురళీధర్ గౌడ్ తన పట్ల చూపిన సానుభూతి పూరిత శుభాకాంక్షలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో యాదవులకు టికెట్ ఇవ్వాలి..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 23 హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఎమ్మెల్యే టికెట్ మల్లాల నవీన్ యాదవ్ కె ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మీడియాతో అన్నారు,సోమవారం భీమవరం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో ఎమ్మెల్యే స్థానం కోసం. మల్లాల చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు నవీన్ యాదవ్ కి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని గతంలో ఎంఐఎం ఇండిపెండెంట్ గా రెండుసార్ల ఎమ్మెల్యేగా పోటీ చేసి మెరుగైన ఓట్లతో ప్రతిపక్ష నాయకులకు చెమటలు పట్టించిన యాదవ ముద్దుబిడ్డ అనేక సామాజిక సేవలు చేస్తూ నిరుపేదల పాలిట పెన్నిధిలా వెన్నుదన్నుగా ఉంటూ నీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజల బాగోగులు ఆయన లక్ష్యంగా భావిస్తున్న మల్లాల నవీన్ యాదవ్ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ కి సిఎం ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రెస్ మీట్ ద్వారా విన్నవించారు ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు మోతె సమ్మన్న యాదవ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మెండి మలేష్ యాదవ్ భీమారం మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ మండల గౌరవ అధ్యక్షులు వేల్పుల పర్వతాలు యాదవ్ సలహాదారు కోల కిట్టయ్య యాదవ్ మండల ఉపాధ్యక్షులు కేశవేణి సత్యనారాయణ యాదవ్ ఉపాధ్యక్షులు దార వేణి తిరుపతి యాదవ్ వేల్పుల ఐలయ్య యాదవ్ నాగరాజు నాయకులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం



ఖిల్లా ఘనపూర్ మండల్.జూన్ 23(మన సాక్షి గొంతుక ):5వ 8వ 11 వ వార్డు. శాఖా పూర్ వై పెబ్బేరు. మండల్ లబ్ది దారులు తిలేటి జ్యోతి, తెలుగు చెన్నయ్య, గొల్ల సహదేవుడు సంధ్య పాగా నాగమ్మ సంధ్య పాగా భాగ్యమ్మ తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన పేదింటి కల నెరవేర్చడమే లక్ష్యం గా ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణానికి ముగ్గు పోసిన కాంగ్రెస్ నాయకుడు గొల్ల రామకృష్ణ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల ఇండ్లకు భూమి పూజ చేసి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు పేదింటి వారికి ఇండ్లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి ఎం ఎల్ ఏ తుడి మెగా రెడ్డి కి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనికి లబ్ది దారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు గ్రామం లో ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని ఇళ్ళు రాని వాళ్ళకి త్వరలో నే మరికొన్ని ఇళు ్ళ మంజూరు కాబోతున్నాయని ఇ ళ్లు రాని వాళ్ళు నిరాశ పడవద్దని అని వారికి %తీఎ%భరోసా కల్పించారు కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు జక్కుల శ్రీనివాసులు గొల్ల రామకృష్ణ డా రంజాన్ పంచాయతీ సెక్రటరీ నవీన్ కుమార్ గ్రామ వర్కింగ్ ప్రసిడెంట్ గుర్రం సహదేవుడు కారోబార్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల కోసం మొక్కలను నాటాలి

### శంకర్‌పల్లి మండల బిజెపి అధ్యక్షురాలు లీలావతి భయానంద్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి భవిష్యత్ తరాల కోసం మొక్కలను నాటాలని శంకర్‌పల్లి మండలం బిజెపి పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ అన్నారు. సోమవారం శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ పిలుపు మేరకు జిల్లాలో లక్ష మొక్కలు నాటడమే లక్ష్యంగా తీసుకున్న ఈ కార్యక్రమానికి ప్రతి బూతు 100 మొక్కలు నాటాల్సిందిగా పార్టీ పిలువు ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని గమనించి మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ ఆధ్వర్యంలో గోపులారం, దొంతాన్ పల్లి, మహారాజ్ పేట్ గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం లీలావతి బయానంద్ మాట్లాడుతూ స్వచ్ఛ మైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 24 జూన్ 2025



## మంగళవారం సాయంత్రం రైతు భరోసా సంబరాలు జరుపుకోండి.. టిపిసిసి పిలుపు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 23 హైదరాబాద్ 24న మంగళవారం నాడు సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పెద్దఎత్తున రైతు భరోసా సంబరాలు చేయాలని టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా.. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి, ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే కి, సోనియాగాంధీ గాంధీ కి, రాహుల్ గాంధీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మంత్రి వర్గానికి అందరికి ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు నిర్వహించాలి. అని పిలుపునిచ్చారు.గతంలో ఎకరాకు పది వేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు మన ప్రభుత్వం ఎకరాకు 12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించాము. అని 16వ తేదీన ఈ నిధుల విడుదల ప్రారంభించాం.. రేపటికి 100 శాతం వ్యవసాయ భూములను భరోసా నిధుల విడుదల పూర్తి అవుతుంది. ఈ సందర్భంగా 24న మంగళ వారం నాడు సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాలలో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలి.అని టీపీసీసీ పిలుపునిచ్చింది.



## ప్రతీ గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) గ్రామీణ స్థాయిలో పని చేసే కార్యకర్తలు, నాయకులకు ఎప్పుడూ గౌరవం ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గం అబ్జర్వర్ ధారాసింగ్ అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో 48 క్లాస్టర్లల్లో 480మంది ఇన్చార్జిలు, బూత్ స్థాయిలో పదిమంది కో-ఆర్డినేటర్స్ ను కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియమించారు.ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ఇన్చార్జిలు, కో-ఆర్డినేటర్స్ వ్యవస్థలు దోహదపడతాయని అన్నారు.ప్రతీబూత్, గ్రామం, డివిజన్, వార్డుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమాన్ని ప్రతీ గడపకు తీసుకెళ్లాలని ధారాసింగ్ అన్నారు.పార్టీ కో- ఆర్డినేటర్స్, ఇన్చార్జులకు ఈ సందర్భంగా కేఎల్ఆర్ కాంగ్రెస్ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## భగవద్గిత విజయ బేరి కార్యక్రమం లో

పాల్గొన్న ...వనపర్తి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి



ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 23(మన సాక్షి గొంతు క ):వనపర్తి జిల్లా లో నిర్వహించిన భగవద్గీత విజయాబేరి కార్యక్రమం లో డాక్టర్ ఎల్వి గంగాధర శాస్రి గారి సన్మానకార్యక్రమం లో పాల్గొన్న వనపర్తి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి తదితరులు

## రాజమండ్రి కూలీలకు పాత బట్టలు పంపిణీ చేసిన లంకా కొండయ్య



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణంలో సామాజిక నిస్వార్థ సేవకుడు లంక కొండయ్య ఆధ్వర్యంలో రాజమండ్రి నుంచి మధిరలో కాలువలు పూడికలు తీయటానికి వచ్చిన కూలీలకు మహాత్మా గాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంకు ద్వారా సేకరించిన పాత బట్టలను కూలీలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామారావు, షేక్ జహంగీర్, మైలవరపు చక్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎయిడ్స్, కరోనాపై ప్రజలకు అవగాహన కల్పించి, ఎన్నో అవార్డులు పొందిన లంకా కొండయ్య గారు నిరుపేదలకు పాత బట్టలు సేకరించి వాళ్ళకి అందజేయటం హర్షించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులో లంక కొండయ్య గారు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.



## శ్యామా ప్రసాద్ ముఖర్జీ త్యాగం అనంతం - శ్రీరాములు అందెల

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి మరియు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈరోజు శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు మరియు రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆదేశాల మేరకు లక్ష్యం కోసం లక్ష చెట్లు కార్యక్రమంలో భాగంగా నంది హిల్స్ మరియు జిల్లెల గుడా లో నిర్వహించినటువంటి దేశీయ చెట్ల మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మహిళా మోర్చా నాయకురాలు, వివిధ మోర్చాల నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## ఏసీబీకి చిక్కిన జిహెచ్ఎంసి ఏఈ మనిషా....

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 23 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏసీబీ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. బాధితుల నుండి ఫిర్యాదు అందగానే క్షణాల్లో అధికారులు రంగంలో దిగి పక్కా ప్లాన్ తో మెరుపు దాడి నిర్వహించి అవినీతి అధికారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటున్నారు. తాజాగా అంబర్ పేట జిహెచ్ఎంసి లో ఏఈ గా పనిచేస్తున్న మనిషా ఒక కాంట్రాక్టర్ నుండి లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కింది. పెండింగ్ బిల్లు మంజూరుకు లంచం డిమాండ్ చేయడంతో అప్పటికే 5 వేల రూపాయలు ఇచ్చిన సదర్ కాంట్రాక్టర్ ఒప్పందం ప్రకారం మరో 15 వేల రూపాయలు ఇవ్వాలని మనిషా డిమాండ్ చేయడంతో విసిగిపోయిన బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. పక్కా నిఘా పెట్టి జిహెచ్ఎంసి కార్యాలయం పై ఏసీబీ అధికారులు సోధాలు చేశారు. సరిగ్గా లంచం తీసుకుంటున్న సమయంలో ఏఈ మనిషాను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఆమెపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ అధికారి లేదా సిబ్బంది లంచం అడిగితే ప్రజలు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయాలని అలాగే వాట్సాప్ నంబర్ 944044 6106 కు మెసేజ్ చేయాలని వారు కోరారు.



## రైతుల పక్షాన పోరుబాటకి దిగుతాం.. మంచే.పాండు యాదవ్

బిఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుంది పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండుయాదవ్

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలలో పి.ఏ.సి.ఎస్ చైర్మన్, హైదరాబాద్ %ఙ% రంగారెడ్డి , డి.సి.యం.ఎస్ డైరెక్టర్ మంచె.పాండు యాదవ్, పి.ఏ.సి.ఎస్ వైస్ ఛైర్మన్ డి.వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహేశ్వరం మండల రైతుల పక్షాణాణ తెలంగాణా ప్రభుత్యానికి వెచ్చరించడ ఏమనగా ఈ రోజు జరిగే కేబినేట్ సమావేశంలో, జిల్లాలోని మిగిలిన 9 రైతుల రైతు బంధు బరోసా నిధులు మంజూరు చేస్తు నిధుల విడుదలకు ఆదేశాలు ఇవ్వని యెడల, మండల రైతుల పక్షాణ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుము ఇప్పటికైన మేలుకొని మహేశ్వరం మండలంలోని రైతులందరికి రైతు బరోసా నిధులు జారీ చేయలని అభ్యర్తస్తూ ఉన్నాము, ఈ రోజు నిర్ణయం తీసుకొకి యెడల బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాణ పారు బాటకి దిగుతామని మరో సారి హెచ్చరిస్తూ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులను గ్రామలలో తిరగనివ్వబోమని బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన హెచ్చరిస్తున్నాము

## దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం భవిత కేంద్రాల ద్వారా సేవలు అందిస్తుంది



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలంలో ఉన్న భవిత కేంద్రంలో దివ్యాంగ పిల్లలకు సోమవారం ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి హీర్య నాయక్ హాజరై మాట్లాడుతూ.. ప్రతి సోమవారము దివ్యాంగా పిల్లలకు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ద్వారా ఫిజియోథెరపీ పరీక్షలు ఉచితంగా చేస్తారని అన్నారు. దివ్యాంగ విద్యార్థులకు వారి మానసిక పరిస్థితి అనుగుణంగా విద్యను కూడా ప్రత్యేక ఉపాధ్యాయులచే బోధించడం జరుగుతుందని, దివ్యాంగ విద్యార్థులు తల్లిదండ్రులకు భారం కాకూడదని ప్రభుత్వము భవిత కేంద్రాల ద్వారా అన్ని మౌలిక వసతులతో వారికి సేవలు అందిస్తున్నారు. దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఈ సేవలను పిల్లలకు వినియోగించుకోవాలని ప్రతి తల్లిదండ్రులు ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని తల్లిదండ్రులను ఉద్దేశించి కోరారు. ఈ విషయాన్ని మండలంలో ఉన్నటువంటి ప్రతి దివ్యగుణ తల్లిదండ్రులకు విషయం చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు డాక్టర్ పరమేష్ , ప్రత్యేక ఉపాధ్యాయుడు మర్రిపల్లి రమేష్ ,ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సమ్మి ,ఎం ఆర్ సి స్టాఫ్ శేషు సంపత్ ,బుచ్చప్ప, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు దివ్యాంగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:జిల్లాలోని రైతులకు ఎక్కడా ఎరువుల కొరత లేకుండా వ్యవసాయ అధికారులు డీలర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు కావలసిన ఎరువులను సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల సరఫరా పై జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, వ్యవసాయ అధికారులు, ఎరువుల డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మండల వ్యవసాయ అధికారులు ఆయా మండలాల్లో పండే పంటలు, వాటి విస్తీర్ణానికి ఏ మేరకు ఎరువుల అవసరం అవుతాయని ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుని కావాల్సిన ఎరువులను ఆయా కంపెనీల డీలర్లతో మాట్లాడి గోదాములలో నిల్వ ఉంచాలని అన్నారు. ఎక్కడైనా ఎరువులతో ఇబ్బంది పడుతున్నట్లు వార్తలు వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, వ్యవసాయ అధికారులు బాధ్యతతో పని చేయాలని తెలిపారు. మార్కెట్లో మంచి రాబడి వచ్చే ఎరువులపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సహకార శాఖ వ్యవసాయ శాఖ అధికారులు తమ సొసైటీల ద్వారా సమన్వయంతో ఎరువుల సరఫరాలో ఎలాంటి సమస్యలు లేకుండా చేసుకోవాలని సూచించారు. మండలాల వారిగా అధికారులతో ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డీలర్లు సరైన సమయంలో ఎరువులను తెప్పించాలని గోదాములు సరిపడా లేకుంటే అద్దెకైన కొంతకాలం తీసుకొని నిలువ చేయాలని అన్నారు. విత్తనాల విషయంలో మంచి నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని మండల స్థాయి అధికారులు గుర్తించాలని తెలిపారు. రైతు భరోసా పడిన రైతులను మంగళవారం రైతు వేదిక వద్దకు తీసుకురావాలని తెలుపుతూ, మంగళవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఉన్నందున రైతు వేదికలకు రైతు భరోసా పడిన రైతులను తీసుకొని రావాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింహా రావు, డిసిఎస్ఓ, మండలాల వ్యవసాయ అధికారులు, డీలర్లు వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన దేశభక్తుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా.. భారత దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన నిజమైన దేశభక్తుడు.దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఒకే దేశంలో ఉండరాదని ఆర్టికల్ 370 వెంటనే రద్దు చేయాలనే ఉద్యమ క్రమంలో1953 జూన్ 23వ తేదీన బలిదానం కావడం జరిగింది. గొప్ప జాతీయవాద నాయకుడు, సంఘ సంస్కర్త, భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి జరపడం జరిగింది.భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వ పాపయ్య గౌడ్, చేవెళ్ళ పార్లమెంట్ కో కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం, నాదీశ్వర్, సి హెచ్ యాదయ్య, మరియు బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొవడం జరిగింది.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# రైతులందరికీ రైతు భరోసా

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతుల తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ పాలకవర్గం దేశ చరిత్రలో ఏనాడు ఏప్రభుత్వం చేయని విధంగా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయడం పట్ల హార్షం వ్యక్తం చేశారు.సరైన సమయంలో సాగు పెట్టుబడి సహాయం అందించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.ఈ విషయమై ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి డైరెక్టర్ అద్దంకి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మాకు" దారి " చూపండి.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి మాకు "దారి" చూపండి మహా ప్రభు అంటూ ఓడిఎఫ్ (ఫ్యాక్టరీ)ఉద్యోగులు చేవెళ్ల డివిజన్ అధికారి చంద్రకళ కు విన్నపించుకున్నారు.తమ ప్లాట్లకు వెళ్లే రోడ్డును ఓ రియల్ ఎస్టేట్ సంస్థ వాళ్లు కబ్జా చేసి కాంపౌండ్ వాల్ కట్టారని ఓడీఫ్ (ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ) ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాట్లకు వెళ్లేందుకు దారి చూపించాలని కోరుతూ సోమవారం చేవెళ్ల ఆర్డీవో చంద్రకళకు వినతి పత్రం అందించారు. పస్తుతం తమలో చాలా మంది రిటైర్డ్ అయ్యారని, ఇల్లు కట్టుకుందామంటే దారి లేకుండా పోయిందని వాపోయారు. పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినా సమస్య తీరలేదని, ప్రభుత్వం చొరవ తీసుకొని న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఆర్డీవో వెంటనే ఫీల్డ్ విజిట్ చేసి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓడీఎఫ్ కాలనీ ప్రెసిడెంట్ ఎంఈవీ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, సెక్రటరీ అర్జున్, జాయింట్ సెక్రటరీ సురేష్, ట్రెజరర్ ప్రతాప్ రాజు పాల్గొన్నారు.

# కళగా జీవనం కన్నీళ్లే మధుర గాణమై కనుల విందుల చిందు కళా ప్రదర్శన



జూన్ 23 మన సాక్షి గొంతుగా ఆత్మకూర్(ఎం)మండలలలో పల్లెపహడ్,నర్సాపూర్, సిద్దాపూర్ గ్రామాలలో గడ్డం స్వామి బృందం తుక్కపురం కళాకారులు జిల్లాలో వివిధ గ్రామలలో ప్రదర్శన ఇస్తూ 60 రకాల పైగా పౌరాణిక, సాంఘిక, జనపద కాళతో ప్రాచీన కళతో పాటు జాంబవ పురాణం ప్రదర్శిస్తూ ప్రజల మెప్పు పొందుతూ వారు ఇచ్చే బహుమానాలు పొందుతూ జీవనం సాగిస్తున్న ఈ జనపథ కళకు జీవంగా కొనసాగుతున్నా ఉన్నా ఈ కళని ప్రభుత్వం గుర్తించి వారి జీవితానికి బాసటగా నిలవాలని కళకారుల ప్రోహ్సకం కృషి చేయాల కళాకారులు మరియి ప్రజలు కోరారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో శ్రీనివాస్,చక్రపాణి,సుదర్శనం, నరేంద్ర,వెంకటయ్య,అమర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,

# మధిర బిజెపి ఆధ్వర్యంలో బలిదాన్ దివస్ కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్జనసంఘ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివస్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మధిర రూరల్ మరియు టౌన్ విభాగాల ఆధ్వర్యంలో బలిదాన్ దివస్ కార్యక్రమం స్థానిక బిజెపి కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర రూరల్ మరియు టౌన్ అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి శివరాజు సుమంత్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు మర్సకట్ల స్వర్ణాకర్ పాపట్ల రమేష్ రామకృష్ణ రామాంజనేయులు పాల్గొన్నారు.



# ఇండ్ల మంజూరు కోసం రోడ్డెక్కిన పేదలు.

నిరసన వ్యక్తం చేస్తున్న..పిండిప్రోలు గ్రామ ప్రజలు.
39 ఇందిరమ్మ ఇండ్లు తరలించుకున్నాడని ఆందోళనలు..
కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లోనే జాబితాలు..!
కమిటీ సభ్యులు వేలల్లో లంచాలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు
ఇతర గ్రామాలకు ఇండ్లు తరలించారని ఆందోళనకు దిగిన లబ్ధిదారులు.



తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక న్యూస్.ఇందిరమ్మ ఇండ్లు పక్కదారి పట్టయా..? అర్హులకు కాకుండా కాంగ్రెస్ నాయకులకు, వారి బంధువులకు మాత్రమే కేటాయించారా..? అర్హులైన పేదలు అడిగితే రూ. వేలల్లో లంచాలు డిమాండ్ చేశారా..? అంటే ప్రస్తుత పరిస్థితులను చూస్తే అవుననే అనిపిస్తున్నది. ఇండ్ల మంజూరులో ఇందిరమ్మ కమిటీల జోక్యం ఉండటం వలన రూ.వేలల్లో డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో గ్రామసభలో 79 మంది లబ్ధిదారులను గుర్తించగా మండలంలోని చోటామోటా కాంగ్రెస్ నాయకుడు పిండిప్రోలు గ్రామంలోని 79 ఇందిరమ్మ ఇండ్ల నుంచి తనకు అనుకూలంగా ఉన్న మరి కొన్ని గ్రామాలకు 39 ఇందిరమ్మ ఇండ్లు తరలించుకున్నాడని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. తమ గ్రామంలోని




అర్హులను వదిలి ఆ కాంగ్రెస్ నాయకుడు వారి బంధువులకు ఇండ్లు కేటాయించుకున్నారని నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో అనేక చోట్ల నిరుపేదలు ఆందోళనకు దిగుతున్నారు. నిజానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విషయంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినదానికి విరుద్ధంగా ఓ కాంగ్రెస్ నాయకుడు ఒంటెద్దు పోకడ పోతున్నాడని ఆరోపిస్తున్నారు. నిరుపేదలను కనికరించడం లేదని, అర్హులకు తమకు అన్యాయం జరుగుతున్నదని వాపోతున్నారుపైసలిచ్చినోళ్లకేనా.. పేదోళ్లకు ఇవ్వరా.ఇండ్లు ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తరా..? పేదోళ్లకు ఇవ్వరా..?' అంటూ తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ఆశావాహులు ఆందోళనకు దిగారు సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఖమ్మం- వరంగల్ రోడ్డుపై బైఠాయించి మహిళలు, గ్రామస్తులు అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. అనంతరం వారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం,తాహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు ఎంపీడీవో, తహసిల్దార్ లకు అందజేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను,బీఆర్ఎస్ మండల నాయకులు చామకూరి రాజు మాట్లాడుతూ.. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే పేరిట వారికి నచ్చినోళ్ల పేర్లు రాసుకుంటున్నారని మండిపడ్డారు. అటు అధికారులు, ఇటు కాంగ్రెస్ కమిటీ సభ్యులు అసలైన పేదోళ్లను గాలికి వదిలేసి భవనాలు, భూములు ఉన్న వారికి ఇండ్లు ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెప్పిన పేర్లు రాసుకొని కనీసం విచారణ చేపట్టకుండా అర్హుల జాబితాను ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కొందరు కాంగ్రెస్ నాయకులు 20వేల నుంచి 50 వేల వరకు బేరసారాలు చేసుకొని ఇందిరమ్మ కమిటీ సభ్యులు తమ మద్దతుదారులకు ఇండ్లు కేటాయించారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పద్మనాభుల సుధాకర్ రావు, చల్ల వెంకటేశ్వర్లు, రామనబోయిన రవి, కాంపాటి బాబురావు, పప్పుల ఉపేందర్, పిట్టల పాపారావు, అంగడి వీరస్వామి, టిఆర్ఎస్ నాయకులు పరికపల్లి చంద్రశేఖర్, దొండేటి నిర్మలరావు, వేగనాటి వెంకట్రావు, కొమ్ము నాగేశ్వరావు, నాగాటి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలి

## జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



మన సాక్షి గొంతుక ప్రతినిధి:జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ అధ్యక్షులు మంగళంపల్లి రాజు,జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను లిసి నేటి యువతను నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలుకు వ్యతిరేకంగా అవగాహన కల్పించుటకు సోషల్ వాయిస్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమం గురించి వివరించి మంగళవారం 24 వ తేదీలో జరిగే ప్రారంభ కార్యక్రమానికి ఆహ్వానించగా కలెక్టర్ రిజ్వాన్ పాషా మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని తెలిపి సోషల్ వాయిస్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ కు ప్రభుత్వ అధికారులు సహకారం అందిస్తామని తెలిపి పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు,జిల్లా అధికారులు,సోషల్ వాయిస్ ఫౌండేషన్ సభ్యులు నల్ల రాహుల్,కౌశిక్,ఆసర్ల సుభాష్, గన్ను కార్తీక్,బిట్ల చిన్న,చిటుకుల అశోక్,బియ్య అశోక్ ఆర ఫౌండేషన్ అధ్యక్షుడు కొండ్ర ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందా



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో..భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ జిల్లా శాఖ పిలుపుమేరకు ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వికసిత్ భారత్ సమ్మేళనం భాగంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారి బలి దాన్ దీపస్ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య మరియు శక్తికేంద్రం ఇంచార్జి గోల్కొండ రఘువీర్ ఆధ్వర్యంలో తుమ్మలూర్ ప్రైమరీ స్కూల్ లో మొక్కలు నాటడం జరిగింది.ఈకార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు మద్ది సురేందర్ రెడ్డి,కోమిడి రాంచేద్రారెడ్డి, మద్ది విద్యాసాగర్ రెడ్డి, విష్ణు, శ్రీను, పాపిరెడ్డి, కిషోర్, శ్రీశైలం, రమేష్, మల్లేష్, ఐలయ్య,నర్సింహా,నవీన్ బిక్షపతి,కొమురయ్య,కార్యకర్తలు బూత్ అధ్యక్షులు గ్రామ పంచాయతీ సిబ్బంది.గ్రామ మహిళా తల్లులు పాల్గొనడం జరిగింది.



# ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించిన నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: ఇటీవల ప్రమాదానికి గురై,శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ని జనగామ పట్టణ బారాస నాయకులు సోమవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బండ యాదగిరి రెడ్డి,మామిడాల రాజు,ఉల్లెంగుల సందీప్,దామెర రాజు,నవీన్ తదితరులు ఉన్నారు

# డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ ను ఆదర్శంగా తీసుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ ను పురస్కరించుకొని యాచారం మండలం బిజెపి అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో యాచారం మండలంలోని గ్రామాల నాయకులు కార్యకర్తలు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. యాచారం మండల కేంద్రం లో సోమవారం శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. భారతదేశానికి మొత్తం ఒకటే రాజ్యాంగం, ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తో పోరాటం చేసి తనకు తనుగా బలి దానం చేసుకున్నాడు. ఈ కార్యక్రమం లో బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర నాయకులు నాగిని యాదయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, మాజి సర్పంచ్ ఓబీసీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆంబోజి జగదీశ్ యాదవ్, బిజెపి మాజి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే బీరప్ప, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నీలం రమేష్,బిజెపి సీనియర్ నాయకులు నారిమల్లా రమేష్, నందివనపర్తి మాజీ వార్డ్ మెంబెర్ కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి, జపాలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.